క్లుప్తంగా

వైభవంగా గంగానమ్మ జాతర



పామర్రు(పమిడిముక్కల): మండల పరిధి మామిళ్లపల్లి గ్రామంలో గంగానమ్మ తల్లి జాతర మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శక్తి ఆధార సాంప్రదాయ రీతిలో గంగానమ్మ తల్లి సంబర మహోత్సవానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. గర్భాలయంలో అమ్మవారికి అభిషేకాలను నిర్వహించి గంగానమ్మ తల్లి ప్రతీక అయిన ఘటాలను అమ్మవారి విగ్రహాలను కృష్ణా నదిలోని పుష్కర ఘాట్‌కు ఊరేగింపుగా తీసుకువెళ్లి, పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పొలిమేరలకు చేరుకుని గంగానమ్మ ప్రతీక ఘటాలను అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామ వీధుల్లో అమ్మవారి ఘటాలను మేళతాళాలతో ఊరేగించి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆదివారం అమ్మవారి ఆలయంలో సంబరాలను నిర్వహించారు. వేలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారిని మొక్కుబడులను చెల్లించుకున్నారు. మేళతాళాలతో గ్రామోత్సవాన్ని ఘనంగా జరిపారు. గ్రామ సర్పంచ్ ఆమదాలపల్లి సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జాతర మహోత్సవం జరిగింది.

వృద్ధులకు అన్నసమారాధన



గుడివాడ టౌన్: శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులోని మమత వృద్ధుల ఆశ్రమంలో అన్న సమారాధన చేశారు. కరాటి రాజబాబీ జ్ఞాపకార్థం భోజన ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్, కఠారి శేషుబాబు, కఠారి కుషాల్, ఎం.శ్యామ్, దీవెన దేవి, బొగ్గారపు తిరుపతయ్య, గొరిపర్తి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

ఆక్యుప్రెజర్‌తో దీర్ఘకాలిక వ్యాధులు నయం



మచిలీపట్నంటౌన్: ఆక్యుప్రెజర్ వైద్య విధానంతో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చని వైద్యులు ధనరాజ్‌బాబు అన్నారు. ఆక్యుపేషర్, వైబ్రేషన్, సుజోక్, ఆయుస్వాంత చికిత్స ఉచిత వైద్యశిబిరం నగరంలోని బుద్ధవనపుర కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఆర్యవైశ్య యువజన సమాఖ్య కృష్ణా జిల్లా శాఖ, ఆర్యవైశ్య మహిళా విభాగాల ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు వేముల కృష్ణ మాట్లాడుతూ శిబిరం ఆరో జులై పాటు జరుగుతుందన్నారు. 100 మంది రోగులకు ఆరు రోజులు పాటు చికిత్స అందిస్తారని చెప్పారు. దీర్ఘకాలిక నొప్పులు, షుగర్ వ్యాధిగ్రస్తులకు నేచురల్ పద్ధతిలో ఆరోగ్యం, ఆరోగ్యంలో ఆక్యుప్రెజర్ ద్వారా ఉపశమనం కల్పిస్తారన్నారు. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా బయో ఎనర్జీని ప్రసరింపజేస్తామని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు అనువజ్ఞులైన వైద్యులు ధనరాజ్‌బాబు వైద్యసేవలు అందిస్తారన్నారు. ఆర్యవైశ్య యువజన సమాఖ్య ప్రతినిధులు సన్నిధి నాగ సాయిశ్రీనివాస్, వేమూల శ్రీనివాస్, వేముల శిరీష, జల్లూరు గోపీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ప్రారంభానికి సిద్ధం

- రూ.22 కోట్లతో బస్టాండ్ అభివృద్ధి పనులు
- ఈ నెల 30న ప్రారంభానికి సన్నాహాలు
- పార్కుం వ్యక్తం చేస్తున్న పట్టణ వాసులు



గుడివాడ ఆర్టీసీ డిపో ప్రాంగణం



బస్ సర్వీసింగ్ సెంటర్

గుడివాడటౌన్: గుడివాడ ఆర్టీసీ డిపో ప్రారంభానికి సిద్ధమైంది. దీంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. వర్షాలకు చుట్టు పక్కల ఉన్న డ్రైనేజీ నీటితో మోకాళ్ల లోతు మునిగిపోయే బస్టాండ్ ఆధునీకరణ పనులకు గతేడాది పునాది పడింది. ఈ పనులతో ఆర్టీసీ డిపో రూపురేఖలు మారనున్నాయి. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చొరవతో ప్రయాణికుల కష్టాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఒప్పించి రూ 22 కోట్లతో బస్టాండ్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. 1959లో అప్పటి అవసరాలు, పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్మించిన బస్టాండ్ తదుపరి అభివృద్ధికి నోచుకోలేదు. కనీసం 30 ఏళ్లుగా బస్టాండ్ మునిగిపోయే పరిస్థితులు ఉన్నప్పటికీ తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలో ఉండి స్థానిక టీడీపీ ఎమ్మెల్యేలు కనీసం బస్టాండ్ అభివృద్ధిపై దృష్టిపెట్టక పోవడం విచారకరం. క్రమేపీ రోడ్డు ఎత్తు పెరగడం, పరిసర ప్రాంతాల్లో భవనాల నిర్మాణం కారణంగా చినుకు పడితే బస్టాండ్ చిత్తడిగా మారిపోతుంది. రోజుల తరబడి నీళ్లు నిలిచిన వైనంకూడా ఉంది. ఈ నేపథ్యంలో బస్టాండ్ అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని శ్రీకారం చుట్టారు. ప్రస్తుతానికి ఫేజ్-1 లో భాగంగా రూ.8 కోట్లతో పరిసర ప్రాంతాల్లో ఉన్న రోడ్డు భవనాల స్థాయికి మించి బరంతు పోసి ఎత్తు పెంచడం, డిపో మేనేజర్ కార్యాలయం, వర్క్‌షాప్, బస్ సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ డిపోలో మొత్తం 102 బస్సులు సేవలందిస్తున్నాయి.

ఆధునాతన హంగులతో షాపింగ్ కాంప్లెక్స్

హైదరాబాద్, రాయ్‌చూర్, బెంగుళూరు, విజయనగరం, తిరుపతి వంటి సుదీర్ఘ ప్రాంతాలకు సైతం ఇక్కడ నుండి బస్ సర్వీసులు నడుపుతున్నారు. సగటున రోజుకి 22 రూట్లలో 27 వేలకు పైబడి ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. ఇన్ని సేవలందిస్తున్న ఆర్టీసీ బస్టాండ్‌లో మౌలిక వసతులు లేకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడాల్సివచ్చేది. ఇకపై ఆ కష్టాలు ఉండవని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలుపుతున్నారు. ఇప్పటికీ రూ.8 కోట్లు ఖర్చు కాగా ఇంకా రూ.14 కోట్లు ఇతర అభివృద్ధి పనులకు నిధులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఈనెల 30వ తేదీ డిపోను ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్ భవనాన్ని కూల్చివేసి అక్కడ ఆధునాతన హంగులతో బస్టాండ్‌తో పాటు షాపింగ్ కాంప్లెక్స్, మినీ థియేటర్ నిర్మిస్తారని మేనేజర్ తెలిపారు. 30వ తేదీ నుంచి బస్సులు నిలపడానికి తాత్కాలిక స్టాండ్ ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపదికన బస్టాండ్ పూర్తి చేస్తామని డిపో మేనేజర్ తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం..



గుడివాడ ప్రజల కల నెరవేరుతుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో బస్టాండ్‌ను ఆధునీకరించారు. పూర్వం క్రిస్టిపాటి వర్షానికి బస్టాండ్‌లో భారీగా నీరు నిల్వ ఉండేది. దీంతో అనేక ఇబ్బందులు పడ్డాం. నేటి ప్రభుత్వం రూ.వేల కోట్లు వెచ్చించి బస్టాండ్‌ను ఆధునీకరించడం అభినందనీయం. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– ఎన్వీ నారాయణ, స్థానికుడు, గుడివాడ

బస్టాండ్ అభివృద్ధి శుభపరిణామం



బస్టాండ్ అభివృద్ధి ఒక శుభపరిణామం. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు ఉద్యోగుల జీతాలు ప్రభుత్వ జీతాలతో సమానంగా చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్టాండ్ అభివృద్ధికి రూ 22 కోట్లు కేటాయించడం ఒక చరిత్ర. అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని చొరవ ప్రశంసనీయం. ఆర్టీసీ ఉద్యోగులు, పట్టణ వాసులు సీఎంకు ఋణపడి ఉంటాం.

– దారం ఏడుకొండలు, యూనియన్ నాయకుడు

అద్భుతమైన బస్టాండ్..



ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అద్భుతమైన బస్టాండ్ నిర్మాణం జరుగుతుంది. ప్రయాణికులకు ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు అన్ని మౌలిక వసతులు ఇక్కడ ఉంటాయి. బస్టాండ్ ఆధునీకరణతో పాటు డిపోకు ఆదాయ వనరులు కల్పించేలా షాపింగ్ కాంప్లెక్స్ కూడా అభివృద్ధి చేస్తున్నాం.

– గుడే రాజేష్‌కుమార్, డిపో మేనేజర్

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



గుడివాడటౌన్: ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించడం తమ లక్ష్యమని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన నివాసంలో తనను కలిసిన స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుటుంబ సభ్యునికి ఆరోగ్యశ్రీ వర్తింప చేయాలని స్థానికులు ఎమ్మెల్యే నానిని అభ్యర్థించగా వైద్యం విషయంలో దిగులు చెందవద్దన్నారు. ఆరోగ్యశ్రీ అనేక వ్యాధుల్లో వర్తింపచేస్తున్నామని అలా కుదరని పక్షంలో సీఎం సహాయనిధి నుంచి వైద్య ఖర్చులు వచ్చేలా ఏర్పాటు చేస్తానని భరోసానిచ్చారు. ప్రజలు స్థానిక సమస్యలను సచివాలయాల్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

క్రికెట్ బెట్టింగ్ నిందితుల అరెస్ట్

తోట్లవల్లూరు: క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు తోట్లవల్లూరు ఎస్‌ఐ జి.రమేష్ తెలిపారు. మండలంలోని కుమ్మమూరు శివారు మద్దులవానిగూడెంలో మొబైల్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను శనివారం అర్ధరాత్రి అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి నుంచి రూ.50,600 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని రమేష్ హెచ్చరించారు.

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది



పెదగొన్నూరులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: ప్రజల ప్రాణాలు కాపాడే వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెదగొన్నూరు సచివాలయంలో విజయవాడకు చెందిన మెడిస్టార్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ.. వైద్యవృత్తి వ్యాపారధోరణిగా మారిన తరుణంలో ఉచితంగా వైద్య సేవలందించేందుకు మెడిస్టార్ హాస్పిటల్స్ ముందుకు రావటం అభినందనీయమన్నారు. వైద్యవృత్తిని సామాజిక బాధ్యతగా భావిస్తూ నాణ్యమైన సేవలందిస్తే ప్రజల గుండెల్లో వైద్యులు చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఈ దిశగా వైద్యులు ఆలోచించి ప్రజలకు సేవలందించాలని కోరారు. శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ విజయ్‌చైతన్య, న్యూరాలజిస్టు డాక్టర్ లంకగౌతమ్‌ముఖేష్, పల్మనాలజిస్టు డాక్టర్ జి.ఉదయకిరణ్ వైద్యపరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 250 మందికి ఈసీజీ, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వీరిలో 15 మందికి ఎంజియోగ్రామ్ చేయాలని నిర్ణయించి ఉచితంగా సేవలందిస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ తాడివాక శిరీష, సొసైటీ అధ్యక్షుడు ధ్రుతంగా పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మెట్టు ఏసుబాబు, నాయకులు శీలం రామకృష్ణ, సర్పంచ్ రామకృష్ణ, తాడంకి రాజేష్, పేరె రామకృష్ణ, బచ్చుల నాగేంద్ర, దుర్గాప్రసాద్, యండూరి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కైలే పరామర్శ



పామర్రు(పమిడిముక్కల): మండల పరిధి తాడంకి గ్రామానికి చెందిన ఆరేపు వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పమిడిముక్కల మండల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

'బీసీలంటే బ్యాక్‌బోన్ క్లాసులు'

కైకలూరు: రాష్ట్రంలో బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసులు కాదని, బ్యాక్‌బోన్ క్లాసులని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తున్నారని వడ్డీ సంక్షేమ సంఘ నాయకులు కొనియాడారు. ఇటీవల తెలుగుదేశం నుంచి వైఎస్సార్ సీపీలో చేరి, సీఎం ఆశీస్సులతో ఎమ్మెల్సీగా పదవి పొందిన జయమంగళ వెంకటరమణను ఆదివారం కలిసారు. ఆయన నివాసం వద్ద అమలాపురం వడ్డీ సంక్షేమ సంఘం మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ...ఎమ్మెల్సీగా అవకాశం మంది బీసీలకు సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలంతా సీఎం జగన్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వడ్డీ సంక్షేమ సంఘం నాయకులు ముంగర ప్రసాద్, నబిగారి దివాకర్, నబిగారి కృష్ణమూర్తి, బొర్రా సత్యనారాయణ, నబిగారి సూరిబాబు, సైదులు వెంకటరమణ, నబిగారి ఫణి పాల్గొన్నారు.

ఆలయ గేటు నిర్మాణానికి విరాళం

దక్షిణచిరువోలులంక(అవనిగడ్డ): దక్షిణ చిరువోలులంక అడ్డంకి నాంచారమ్మ ఆలయ గేటు నిర్మాణానికి శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యాంకిషోర్ నాయుడు రూ.10 వేల విరాళాన్ని ఆలయ నిర్వాహకులు సనకా రాజారామ్మోహనరావుకు ఆదివారం అందజేశారు. ఈదాబత్తిన వెంకటరమణ, నామన నాగేశ్వరరావు, సనకా గోపాలరావు, సనకా సుబ్బారావు, బచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



పెదపాలపర్రులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోరారు. మండలంలోని పెదపాలపర్రులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఈ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలుచేస్తూ పేదలపై చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగితేనే మద్దతు ఇవ్వాలని కోరుతున్న ఏకైక నాయకుడు జగనన్న మాత్రమేనన్నారు.

సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షల నిధులు

ప్రతి సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు రూ.20 లక్షలు నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే డీఎన్నార్ చెప్పారు. ఇప్పటికే ఇలాంటి నిధులతో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇదేవిధంగా స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు మేడేపల్లి దుర్గ, సొసైటీ అధ్యక్షుడు బొప్పన ప్రసాద్, వైఎస్ ఎంపీపీ రామారి రాధా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మెట్టు ఏసుబాబు, నాయకులు బొర్రా శేషుబాబు, వల్లభు శ్రీకాంత్, మెరుగుమాల గోవిందరాజులు, మెరుగుమాల వెంకటేశ్వరరావు, ఈడే వెంకటేశ్వరరావు, శీలం రామకృష్ణ, ముంగర గోపాలకృష్ణ, పేరే రామకృష్ణ, జయమంగళ కాసులు, షేక్ అల్లా భక్షు, పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ పేర్నిషృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలి

- ఘనంగా కొండశెట్టివారి రేణుక అంకమ్మతల్లి సంబరాలు
- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పామర్రు(పమిడిముక్కల): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలం హనుమంతపురంలో రెండు రోజులుగా మాజీ ఎంపీపీ కొంతి వెంకటేశ్వరరావు గృహం వద్ద నిర్వహిస్తున్న కొంతి వారి రేణుక అంకమ్మ తల్లి సంబరాలు మూడవ రోజు ఆదివారంతో ముగిశాయి. అనేక ప్రాంతాల నుంచి కొంతి వంశస్థులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారి ఆలయంలో మొక్కుబడులను చెల్లించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కైలే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఎమ్మెల్యేను మేళతాళాలు, కనక తప్పెట్లతో మనంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు చేశారు.

దాతకు సన్మానం..

ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ.. సంబరాల వలన ప్రజల్లో స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. గ్రామాల సంస్కృతిగా ఉండేందుకు జరుపుకొనే జాతర ఎంతగానో ఉపయుక్తమవుతాయని చెప్పారు. ఆలయానికి రూ.2 లక్షలను విరాళంగా ఇచ్చిన దాత కొంతి నరసింహారావు దంపతులను ఎమ్మెల్యే సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను, ఎంపీపీ కాసాని వేద సువ్రజ, ఉయ్యూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు జంపాన కొండలరావు, దాత కొంతి నరసింహారావు, కంగారు యతిరాజ ఆలయ కమిటీ చైర్మన్ కొంతి నాగరాజులను సన్మానించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ కొంతి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలపాల నాగరాజు, రెడ్డిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంభపు రాంబాబు, కమిటీ సభ్యులు కొంతి నాగయ్య, కొంతి రామయ్య పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశపరీక్షలు ప్రశాంతం



ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రసాద్‌బాబు

పామర్రు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల(బాలుర) పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ప్రవేశపరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధి ఉరుటూరు శివారు నల్లగుంట గ్రామంలోని గురుకుల పాఠశాలలో ఆదివారం ప్రవేశ పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 5వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించామన్నారు. ఈ పరీక్షలో 97 మందికి 81 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 నిమిషాల వరకు జరిగిందన్నారు. ఈ పరీక్షకు 149 మంది దరఖాస్తులు చేసుకోగా 123 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రాన్ని పామర్రు తహసీల్దార్ వీవీ భరత్ రెడ్డి తనిఖీలు చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థ జాయింట్ సెక్రటరీ కేడీవీఎం.ప్రసాద్‌బాబు మధ్యాహ్నం నిర్వహించిన ఇంటర్మీడియెట్ ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



వింజరంలో బెల్లం ద్రావణం తయారీని వివరిస్తున్న గౌతమ్‌కుమార్

కైకలూరు: ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ సీనియర్ గౌతమ్‌కుమార్ అన్నారు. ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా వింజరం గ్రామంలో ఆదివారం రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ద్వారా సంపూర్ణ మహిళలకు పెరటితోటల పెంపకం పద్ధతులను వివరించారు. నేటి సమాజంలో పెరటి తోటల్లో లభించే కూరగాయలు, ఆకుకూరల్లో రసాయన రహిత పోషక విలువలు కలిగిన ఆహారం లభిస్తుందన్నారు. ఆదే విధంగా బెల్లం ద్రావణం తయారీ విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు. కార్యక్రమంలో ఎసిఆర్‌పి ఆహోబల రావు, వీఏఏ కల్పన, వలంటీర్లు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల్లో అభద్రతాభావం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడటౌన్: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటన అనంతరం స్థానిక తెలుగుదేశం నాయకుల్లో అభద్రతాభావం ఏర్పడి విర్రవీగి చేస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను మండిపడ్డారు. స్థానిక బంటుమిల్లి రోడడలోని నక్కల కోడు సమీపంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ వద్ద ఆదివారం విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు ఈ వాటర్‌ట్యాంక్ వద్దకు వచ్చి నాలుగేళ్లకాలం నిర్మించిన నీరు ఎందుకు విడుదల చేయడం లేదంటూ సెల్ఫీదిగి ప్రచారం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. 2021లో కరోనా నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలు నీటి సమస్య ఎదుర్కొంటుండటంతో స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఏపీటిడ్కో ఇళ్ల కాలనీలో శ్రద్ధతోనే సరఫరాకు పోతుంటే వెళితే దళ చేయాలని అధికారులకు సూచించడంతో రెండేళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. మొత్తం 9 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ ట్యాంక్ ద్వారా ఒక పైప్‌లైన్, ప్రధాన వాటర్ ట్యాంక్ నుండి రెండో పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఇవి ఏమీ తెలియకుండా తెలుగుదేశం నాయకులు విమర్శలకు దిగితే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మున్సిపల్ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు సర్దార్‌బేగ్, వైఎస్సార్ సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు అలీబేగ్, వెంపటి సైమన్, స్థానికులు పాల్గొన్నారు.